# టీబీ డ్యాం నుంచి నిలిచిన నీటి విడుదల




**అయిజ,నవభూమి:** ఆర్డీఎస్ నీటివాటా ముగిసింది. ఈ ఏడాది కర్ణాటకలోని టీబీ డ్యాంకు వచ్చిన వరద నీటి జలాలకు అనుగుణంగా ఆర్డీఎస్ ఆయకట్టుకు 5.896 టీఎంసీలను టీబీ బోర్డు కేటాయింపులు జరిపింది. 5.896 టీఎంసీల నీటిని ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వానకాలం, యాసంగి పంటలకు ఐదు విడుతలుగా టీబీ డ్యాం ద్వారా అధికారులు ఇండెంట్ పెట్టి విడుదల చేయించారు. ఈ నెల 13 నాటికి ఆర్డీఎస్ నీటివాటాను పూర్తిగా వినియోగించారు. అలాగే ఏపీలోని కర్నూల్, నంద్యాల, కడప జిల్లాలకు సాగు, తాగునీటిని అందించే కేసీ కెనాల్ ఇండెంట్ 7.05 టీఎంసీలు సైతం ముగిసింది.ఆర్డీఎస్, కేసీ కెనాల్ 40-60 రేషియో ప్రకారం ఉమ్మడి ఇండెంట్ నీటిని టీబీ డ్యాం ద్వారా తుంగభద్ర నదిలో తీసుకున్నారు. దీంతో ఇరు రాష్ట్రాల నదీతీర ప్రాంత పల్లెలు, పట్టణాల తాగునీరు, సాగునీటికి ఇక్కట్లకు గురికావాల్సి వస్తుందని ఆయా ప్రాంతాల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని అయిజ మండలంలోని రైతులు యాసంగిలో వరి పంట అధిక మొత్తంలో సాగు చేశారు. ఆరుతడి పంటలకు భూములు అనువైనవి కాకపోవడంతో రైతులు వరిసాగు వైపే మొగ్గుచూపారు.ప్రస్తుతం పంటలు పాలుపోసే దశలో ఉండడంతో ఏప్రిల్ రెండో వారం వరకు సాగునీరు అందితే పంటలు చేతికొస్తాయని, లేకపోతే 50 శాతం పంటలు ఎండుతాయని ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికార యంత్రాంగం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి టీబీ డ్యాం నుంచి మరో రెండు టీఎంసీల నీటిని విడుదల చేయించి పంటలను కాపాడాలని, ఆ దిశగా సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి నిల్వ 8.6 అడుగులు ఉండగా, ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 632 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని డీ-25 వరకు చేరాయని ఆయన వెల్లడించారు.తుంగభద్ర డ్యాంలో ..కర్ణాటకలోని తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటక, ఏపీ రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలకు 8,790 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 22.126 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గానూ ప్రస్తుతం 1600.46 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

# కేఎల్ఐ కింద కొత్త ఆయకట్టుకలేనా ?








నవభూమి
పాలమూరు
అనుబంధం
16 మార్చి ,2025 ఆదివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


# హెూలీ ఆయారే



**కొత్తపల్లి, నవభూమి:** హెూలీ ఆయారే అంటూ కేరింతల మధ్య యువతీ యువకులు ఒకరిపై మరొ కరు రంగులను వెదజల్లుకుంటూ హెూలీ సంబురాలను శు క్రవారం నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చిన్నా,పెద్ద తారతమ్య బేధం లేకుండా రంగులను ఒకరిపై ఒకరు వేసుకునేందుకు పోటీ పడ్డారు. నారాయణపేటలో చిన్నారులు, మహిళలు, యువకులు జట్లుగా ఏర్పడి రంగులను చల్లుకున్నారు. ఈసారి ప్రత్యేకంగా నారాయణపేట చౌక్‌బజార్‌లో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్ట ర్ రాంబాబు ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా హెూలీ సంబురాలు నిర్వహించారు. బీజేపీ, బజరంగ్‌దళ్, మహిళలు వేడుకల్లో పాల్పంచుకున్నారు. భరతమాత చిత్రపటానికి పూజలు నిర్వ హించిన అనంతరం హెూలీ సంబురాలు జరుపుకున్నారు. వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్‌తో పాటు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు హెూలీ సంబురాలు జరుపుకున్నారు. బీకేఎస్ ఆధ్వర్యంలో రైతులు హెూలీ సంబురాలు జరుపుకున్నారు.సంబురాల్లో పోలీసు యంత్రాంగం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు యంత్రాంగం ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఆధ్వర్యంలో తోటి పోలీసులతో కలిసి ఆనందోత్సవాల మధ్య రంగులు చల్లుకొని హెూలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఎస్పీ సాయుధ బలగాలతో కలిసి కల్టెకర్ సిక్తా ప ట్నాయక్ బంగ్లాకు వెళ్లి కలెక్టర్ దంపతులకు రంగులు పూశారు. పండుగ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు. ఎస్పీ కార్యాలయం ఆవరణలో జరిగిన హెూలీ వేడుకల్లో ఎస్పీ పోలీస్ సిబ్బందితో కలిసి పాటలకు స్టెప్పులు వేసి నృత్యాలు చేశారు. అనంతరం బైక్‌పై సిబ్బందితో కలిసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.అదేవిధంగా నారాయణపేట మండల వ్యాప్తంగా హెూలీ పండుగను ఘనంగా జరుపు కున్నారు. జిల్లాలోని ధన్వాడ, ఊట్కూర్, కోస్గి, నర్వ, మాగనూరు, మరి కల్, దామరగిద్ద, కృష్ణ, కొత్తపల్లి మండల కేంద్రాలతో పాటు, పలు గ్రామాల్లో హెూలీ పండుగను యువతీ యువకులు, చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా జరుపుకు న్నారు. గురువారం రాత్రి కామ దహనం చేశారు. చిన్నాపెద్ద రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ కేరింతలతో పండుగను జరుపుకున్నారు.

# వైభవంగా రంగనాయకుడి రథోత్సవం



## భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణోత్సవం



**కొత్తకోట, నవభూమి:** మండలంలోని కానాయపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలోని కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వ తుల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల తో శుక్రవారం నిర్వహించారు. ప్రతీ పౌర్ణమి సందర్భంగా శి వాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలోని కోటి లింగేశ్వరుడికి ఏకాదశ రుద్రాభి షేకం పూజలు నిర్వహించారు. అనంతరం ఆ లయ ప్రాంగణంలో శివపార్వతుల ఉత్సవ విగ్ర హాలకు కల్యాణోత్సవం, ఉమామహేశ్వర వ్ర తాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భ క్తులకు ఆలయ ప్రధాన కార్యదర్శి శేఖరయ్య, వి శ్వనాథం అన్నదానం చేశారు.

## బైక్ అదుపుతప్పి కిందపడి వ్యక్తి మృతి

**బిజినేపల్లి, నవభూమి:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని శాయిన్‌పల్లి సమీపంలో బైక్‌పై వస్తున్న రమేష్ చారి(38) అనే వ్యక్తి బైక్ అదుపుతప్పి కిందపడి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలం లోని వెల్గొండ గ్రామానికి చెందిన మృతుడు వనపర్తి నుంచి బిజినేపల్లి వైపు బైక్‌పై స్నేహితుడితో కలిసి వస్తున్న రమేష్‌చారి బైక్ అదుపు తప్పి కిందపడటంతో అక్కడిక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గా యాల పాలయ్యాడు. 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే నాగర్‌కర్నూ ల్ జిల్లా ఆసుపత్రికి తరలించనట్లు స్థానికులు తెలిపారు. మృతుడు మం డల కేంద్రంలో ఉన్న బంగారం షాపులో పనిచేస్తుంటాడని తెలిపారు.

## వనపర్తి జిల్లాకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్లు

**వనపర్తి నవభూమి:** జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కళాశాల లకు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్లను ఎంపిక చేశారని డీఐఈవో అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో కెమిస్ట్రీ 7, ఇం గ్లిష్ 6, బాటని 5, హిస్టరీ 5, జువాలజీ 4, ఫి జిక్స్ 3, మ్యాథ్స్ 2, తెలుగు 2, హిందీ 2, ఎక నామిక్స్ 2, కామర్స్ 1 ఉన్నాయి. వివిధ కళాశా లల్లో 25 మంది నూతన జూనియర్ లెక్చరర్లు విధుల్లో చేరారని, మిగిలిన 14 మంది మూడు రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు చెప్పారు.

## డాక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

**ధరూరు,నవభూమి:** హైదరాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్ హెచ్ వోడీ డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం ఆస్పత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కాగా, ఆయన మృతదేహాన్ని ధరూర్ మండల పరిధి లోని గార్లపాడు గ్రామంలో శుక్రవారం కుటుం బసభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో అంత్య క్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకు ని గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి దివంగత డాక్టర్ గార్లపాడు సర్వే శ్వర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలే వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ స భ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూ తి తెలిపారు. అలాగే ధరూర్‌లోని రఘువర్ధన్ తల్లి తెలుగు గోవిందమ్మ అనారోగ్యంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వా రి ఇంటికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, మాజీ సర్పం చ రఘువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రఘువర్ధన్‌రెడ్డి, వంట భాస్కర్, హనుమంతు, దౌలు, రామకృష్ణ, వెంకట్రాములు, పరశు రాము డు కార్యకర్తలు ఉన్నారు.

# పాతకక్షల నేపథ్యంలో పరస్పర దాడులు

**గద్వాల నవభూమి:** హెూలీ పండగ సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలుగుపేటకు చెందిన ఓ యూత్‌నాయకులు జి ల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిపై బీరు సీసాలతో దాడి చేసి హత్యాయత్నాని కి పాల్పడిన సంఘటన జిల్లా కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం చేటుచేసుకున్నది. కొన్నిరో జుల క్రితం ఇదే యూత్‌కు చెందిన కొందరు యువకులు మూడవ వార్డులోని ఓ వ్యక్తిపై బీరు సీసాలతో దాడి చేసిన సంఘటన మరువ క ముందే మళ్లీ ఇలా బీరుసీసాలతో దాడి చేయడం జిల్లా కేంద్రంలో చర్చానీయంగా మారిం ది. ఇందుకు సంబంధించి స్థానికులు, బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నా యి. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న నాగరాజు, సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న లక్ష్మన్‌లతో పాటు మరికొందరు హెూలీ సందర్భంగా రంగులు చల్లుకొని మధ్యాహ్నం అందరూ స్నానం చేసేందుకు జిల్లా కేంద్రంలోని కృ ష్ణానదికి వెళ్లారు. అక్కడ స్నానం చేసుందుకు సిద్ధం అవుతుండగా తెలుగు పేటకు చెందిన ఓ యూత్ నాయకుడి అనుచరులు దాదాపు 20 మంది దాకా అక్కడికి చేరుకున్నారు. అయితే ఒడ్డున కూర్చున వీరితో గొడవకు దిగారు. ఆ క్రమంలో మాటామాటా పెరిగి వారితో తెచ్చుకున్న మద్యం బాటిల్‌ను పగులకొట్టి వీరిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే అక్కడే ఉన్న కొందరు స్థానికులు అడ్డుపడటంతో ఆ యువకులు వీరిపై దుర్భాశలాడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. రక్తగాయలతో ఉన్న లక్ష్మన్, నాగరాజులతో పాటు మరికొంతమందిని స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. అయితే తెలుగు పేటకు చెందిన యూత్ నాయకుడి అనుచరులకు, వీరికి మధ్య పాత తగాదాలు ఉన్నట్లు జిల్లాకేంద్రంలో చర్చ జరుగుతుంది. తెలుగుపేటకు చెందిన యూత్‌నాయకుడి అను చరులు ఇలా అడ్డువచ్చిన వారిపై బీరుసీసాల తో దాడి చేసి హత్యాయత్నాలు చేసిన పోలీసులు ఎందుకు కేసులు చేయడంలేదో అర్థం కావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రాజీ చేస్తూ చేతు లుదులుపుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే ఇ లా జరిగిన సంఘటనపై కేసు చేసిఉంటే ఈ రోజు మళ్లీ ఇలా దాడి జరిగేది కాదని స్థానికు లు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసు లు ఈ హత్యాయత్నంపై పూర్తిస్థాయిలో విచారించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈ విషయంపై పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్‌ను వివరణ కోరగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

# కేఎల్ఐ కింద కొత్త ఆయకట్టుకలేనా ?

**నాగర్‌కర్నూల్, నవభూమి:** అనేక అభ్యంతరాలు, అడుగడుగునా అవాంతరాలు, నిధుల లేమి మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని (ఎంజీకేఎల్ఐ) నిర్వీర్యం చేస్తోంది. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద పథకం ప్రారంభమై దాదాపు 13 ఏళ్లు కావస్తున్నా చివరి ఆయ కట్టు వరకు సాగునీరందకపోగా కొత్త ఆయకట్టు స్థిరీక రణ జరగకపోవడం మెట్ట రైతులను నిరాశకు గురి చేస్తోంది. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో పథకానికి అంకురార్పణ జరి గింది. పరిమితమైన బడ్జెట్‌తో పనులు ప్రారంభమైనా ఆ తర్వాత ఊపందుకున్నాయి. రెండు లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరందించాలనే సంకల్పంతో చేపట్టా రు. నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, జడ్చర్ల, అచ్చంపేట ప్రాంతాలకు సాగునీరు అందించాలని డిమాండ్ రావడంతో క్రమంగా ప్రాజెక్టు ప్రాధాన్యతలు మారుతూ వచ్చాయి. ఈ క్రమంలో 4.51 లక్షల ఎకరాలకు సాగునీరందించాలని లక్ష్యాన్ని నిర్దేశించగా ఆచరణలో మాత్రం అమలు కావడంలేదు.కొత్త ఆయకట్టు స్థిరీకరణ కలేనా ? కేఎల్ఐ కింద కొత్త ఆయకట్టును స్థిరీకరించి మెట్ట ప్రాంతాలకు సాగునీరందే అంశం ఈ ప్రాంత రైతుల కు కలగానే మిగిలిపోతుందా అనే సంశయం మొద



లైంది. కల్వకుర్తి, అచ్చంపేట బ్రాంచ్ కెనాళ్ల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరందకపోగా కేవలం 540 చెరువులు, కుంటలను నింపి వాటి ద్వారానే ఆయకట్టుకు నీరందిస్తున్నారు.ఆ 45 రిజర్వాయర్ల సంగతేంటి ? 4లక్షల 51 వేల ఎకరాలకు సాగునీరందించాలని రూపొందించిన ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టుకు కనీసం 45 టీఎంసీల నీరు అవసరమవుతుంది. కేవలం కృష్ణానది వరద జలాలపై ఆధారపడిన ఈ ప్రాజెక్టుకు నీటిని తోడుకునే సమయంలో నిల్వ చేసుకునే రిజర్వాయర్ల సామర్థ్యం లేదు. నార్లాపూర్, సింగవట్నం, జొన్నల బొగుడ, గుడిపల్లి గట్టు రిజర్వాయర్లలో 3 టీఎంసీల లోపు నీటిని మాత్రమే నిల్వ చేసుకునే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో కేఎల్ఐకి 17 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే విధంగా ప్యాకేజీ నెంబరు 28లో మూడు, 29లో 28, 30లో 14 రిజర్వాయర్లు నిర్మించాల ని వ్యాప్‌కో సంస్థ పదేండ్ల క్రితం చేసిన సర్వే కార్య రూపం దాల్చలేదు. ఇందుకు సంబంధించిన భూసేకర ణ అంశం కూడా కొలిక్కి రాకపోవడంతో మిగతా రైతుల్లో ఆందోళన నెలకొన్నది.

# వైభవంగా రంగనాయకుడి రథోత్సవం

**పెబ్బేరు నవభూమి:** వనప ర్తి జిల్లా శ్రీరంగాపురంలోని రంగనాయకుడి రథోత్సవం గురువారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయ ధర్మకర్త కృష్ణదేవ రావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యతిథులుగా హాజరై ప్రధాన ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగనాయకస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి పల్లకీలో తీసుకువచ్చి రథంపై ఉం చారు. అనంతరం రథాన్ని ఆలయ ధర్మకర్త కృష్ణదేవ రావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి ముందుకు కదిలించారు. భక్తులు రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. గోవిందనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగా యి. రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ జిల్లాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చారు. రథాన్నిలాగే సమయంలో ఒకవైపు గొలుసు తెగిపోవడంతో అదుపు తప్పింది. విద్యుత్ సరఫరాను నిలిపివేసి ట్రాక్టర్ సహా యంతో దారిలోకి తీసుకువచ్చారు. సీఐ రాంబాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ జాతర 15 రోజులుగా కొనసాగుతోందని ఆలయ కమిటీ సభ్య లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు నిర్వాహకు లు, గ్రామస్థులు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపా యం కల్పించారు. జాతరలో నిర్వహించిన సాంస్కృతి క కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మాజీ సర్పంచ్ వాణి, మార్కెట్‌కమిటీ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, శ్రీలతారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీహరిరాజు ఉన్నారు.



## ప్రార్థనా మందిరాల వద్ద పోలీసు పహారా



**నారాయణపేట, నవభూమి:** హెూలీ, రంజాన్ మాసం దృష్ట్యా శుక్రవారం జిల్లాలోని పలు ప్రార్థనా మందిరాల వద్ద పోలీసు పహారా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు శాంతి భద్రతలను పర్యవేక్షించారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని మత సామరస్యంతో మెలగాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ముందస్తు బందోబస్తు నడుమ హెూలీ వేడుకలు జరిగి శాంతియుత వాతావరణం కొనసాగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## మన్యంకొండకు పల్లెగడ్డ గ్రామస్థుల పాదయాత్ర



**మరికల్, నవభూమి:** మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామస్థులు భజన సంకీర్తనలు పాడుకుంటూ శుక్రవారం మన్యంకొండ దేవాలయానికి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మన్యంకొండ శ్రీవేంకటేశ్వర స్వామి, అలి వేలుమంగమ్మ కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు పిల్లాపాపలు, యువతీ, యువకులు, మహిళలు, వృద్ధులు సుమారు వందమంది గ్రామస్థులం పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్రలో ఉండే ప్రతీ దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొని 20 సంవత్సరా లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నా మని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాగే మన్యం కొండలో జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. కార్యక్రమంలో భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ బోధన

**పెద్దకొత్తపల్లి, నవభూమి:** నాగర్‌కర్నూల్ జిల్లా పె ద్దకొత్తపల్లి మండలంలోని చంద్రకల్ ప్రాథమిక పాఠశాలలో 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఏఐ బోధన ఏర్పాట్లను డీఈవో ఏ.ర మేష్‌కుమార్ గురువారం పరిశీలించారు. ఏఐ బోధనకు సిద్ధం చేసిన కంప్యూటర్లను తనిఖీ చేశారు. విద్యార్థులతో గణిత, తెలుగు పాఠాల ను కంప్యూటర్ ద్వారా బోధన పద్ధతులను చూశారు. డీఈవో మాట్లా డుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా 13 ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధన తరగతులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చంద్రకల్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నట్లు పేర్కొ న్నారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని పా ఠశాల హెచ్‌ఎంను డీఈవో ఆదేశించారు. కంప్యూటర్లు , అందుకు కా వాల్సిన ఎలక్ట్రానిక్ పరికరాలతోపాటు పూర్తిస్థాయిలో ఇంటర్నెట్ సౌక ర్యం తదితర ఏర్పాట్లును పక్కాగా చేసుకోవాలని సూచించారు. పెద్ద కొత్తపల్లి మండలంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా చంద్రకల్, గంట్రా వుపల్లి ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. డీఈవో వెంట జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అజాగ్రత్తతోనే ప్రమాదం

**మన్ననూర్, నవభూమి::** ఏళ్లు గా నిలిచిపోయిన ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల ను ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండానే ప్రభు త్వం తవ్వకాలు చేయడంతోనే ప్రమాదం జరి గిందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ విమర్శించారు. ఫిబ్రవరి 22న ఎస్ ఎల్‌బీసీ సొరంగం పనులు జరుగుతుండగా టీబీఎం యంత్రంపై ఆకస్మికంగా కొండ చరియ లు కూలిన ఘటనలో ఎనిమిది మంది కార్మికు లు చిక్కుకోగా, వారిలో పంజాబ్‌కు చెందిన గురు ప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. ఈ ప్రమా ద ఘటనపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర, జిల్లా పౌరహక్కుల సంఘం నేతలు నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్ బీసీ సొరంగాన్ని గురువారం సందర్శించారు. మొదట కలెక్టర్ బదావత్ సంతోష్‌తో మాట్లాడి ప్రస్తుత సహాయక చర్యలను అడిగి తెలుసుకొని, ఎస్ఎల్ బీసీ ముఖద్వారం వద్దకు అనుమతి తీ సుకొని వెళ్లారు. అక్కడ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ ఎఫ్, హైడ్రా, అన్వి రోబో సహాయక బృందాలతో మాట్లాడి టన్నెల్‌లో తప్పిపోయిన వారిని వెలికి తీసేందుకు చేపడుతున్న చర్యలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం




మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సొరంగం పనులు ఏ కారణంతో నిలిపివేశారో కాంగ్రెస్ ప్రభుత్వం అధ్యయనం చేయలేదన్నా రు. మృతుడు గురుప్రీత్‌సింగ్ కుటుంబానికి ప్ర భుత్వం రూ. 25 లక్షలు ఇస్తే సరిపోదని, బా ధిత కుటుంబాలకు రూ. 2కోట్ల ఎన్స్‌గ్రేషియా ఇవ్వాలని, కంపెనీ మరో రూ.కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో

# నా శక్తి మేరకు అభివృద్ధి చేస్తా

**అమరచింత నవభూమి:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో తన శక్తి మేరకు అభివృద్ధి పనులు చేపడతారని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. శనివారం అమరచింత పట్టణంలోని ఏడో వార్డులో రెండు లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన ఎల్ఈడి వీది లైట్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ.. పార్లమెంటు సమావేశాల కారణంగా నియోజకవర్గంలో పర్యటించేందుకు చాలా సమయం తక్కువగా ఉందని పార్లమెంటు సమావేశాలు అనంతరం మహబూబ్‌నగర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో గ్రామస్థాయిలో కార్యకర్తలు ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తానని వెల్లడించారు.అనంతరం ఆత్మకూరు మండలంలోని ఇప్పేంపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. అక్కడి నుంచి బిజెపి మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న పాండురంగ స్వామి పౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి ఆత్మకూర్ అమరచింత బిజెపి



మండలాల అధ్యక్షులు మంగ లావణ్య. అశోక్ భూపాల్. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి. అమరచింత ఆత్మకూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వారి పల్లి ఉషారాణి. అశ్విని కుమార్. నాగేశ్వర్ రెడ్డి. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మేరువరాజు. అమరచింత బిజెపి అధ్యక్షుడు క్యామ భాస్కర్. ఆత్మకూరు బిజెపి అధ్యక్షుడు బోరెల్లి రాము. బిజెపి సీనియర్ నాయకులు నరాల నారాయణ. సిద్ధ రాములు. శ్రీనివాస్ యాదవ్. వెంకటేశ్వర్లు. పెద్ద

### ఏబిసిడి వర్గీకరణకు

# చట్టబద్ధత కల్పించాలి..

**ఆత్మకూర్ నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు చట్ట బాధ్యత కల్పించాలని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గత వారం రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు గాంధీ చౌరస్తాలో చేపట్టిన వివాహార దీక్షలకు టిఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్న పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిన చట్టబద్ధత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాపని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని అంతవరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాజీ చెన్నయ్య. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేశలింగం. ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్. కోఆప్షన్ సభ్యులు రియాజ్ ఆలీ.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజపాగ లక్ష్మణ్. మాసన్న. మండల అధ్యక్షుడు కృష్ణ. గొరెల్లి రాము. పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

